# నిప్పు కురిసిన క్షణం · వి.వి.బి. రామారావు




'కిక్' ఇచ్చే సంఘటనలు వెరైటీగా ఉండాలంటే బాబాయ్యకు సాటి నాకు తెలిసిన వాళ్ళెవరూ లేరు. అసలు బాబయ్య బాబాయిలా మనిషి కాదు, ఒక ఫినామినన్. వారానికో రోజైనా బాబయ్య దగ్గర కెళ్ళి ఓ గంట కూర్చుని రాకపోతే ఏదోలా ఉంటుంది. నేను వెళ్ళేసరికి బాబయ్య గదిలో ఎవరూ లేరు. ఒక్కడూ కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు.

"వెళ్ళి డ్రింకు తెచ్చుకోరా" అన్నాడు నన్ను చూసి. ఫ్రిజ్‌లోంచి ఒక ఫాంటా తీసుకుని ఎదురుగా వెళ్ళి కూచున్నాను.

"నువు కాబట్టి ఇలా చెబుతున్నాను. నీకు ఇష్టమైన స్వీటు తింటున్నావనుకో. తియ్యని నెయ్యి వస్తోంది చేతినిండా ముక్క. చిన్న చిన్న పిసర్లు కొరుకుతూ వాటిని నోట నాన్చుతూ, ఆ ఆనందాన్ని ఇంకా, ఇంకా అలా చాలా సేపు అనుభవించాలని అనుకుంటావ్."

నాకు పిచ్చెక్కిపోయినా బాబాయ్యని నేను ఒంటి వాణ్ణే. చిన్న ఉపన్యాసం, ఆదిలోనే స్వీటు ఉదాహరణం. నన్ను బాబయ్య పసివాడిని చేస్తున్నందుకు నాకు చిరాకొచ్చింది.

"విస్కీ తాగుతున్నట్టు చుక్కా, చుక్కా, అటు రుచీ, ఇటు తావీ ఆస్వాదిస్తూ, గొంతుల్లో నింపుకుంటూ గుక్కలు వెయ్యాలంటావ్—అంతేనా?"

బాబాయ్యను షాక్ చెయ్యాలని నా ఉద్దేశం.

"కుర్ర కుంకా! విస్కీ గురించి నువ్వు మాట్లాడడం విడ్డూరం. నీకా నాన్న వింటే నిజం నువ్వు నీ మొప్పి విరుస్తుంటాడు. . . తరవాత నువ్వు నా ఎదుట, విస్కీ గురించి. . . ఇన్‌క్రెడిబుల్. . . ఇరవైనాలుగు ఇంపోర్టెడ్ బ్రాండ్ల విస్కీని కప్పు ముందుంచుకుని రెండో గుటకలో పోల్చుకున్నాను ఓ సారి పందెం కట్టి—కాని అది అప్రస్తుతం."

"మరి ప్రస్తుతం ఏమిటి బాబాయ్యా?"

"నే చదువుతున్న పుస్తకం."

తెరిచి బోర్లించి పడక్కో పెట్టబడిన పుస్తకం అట్ట చూశాను. ఆంగ్ల వ్యాస సంపుటి.

"దీనిలో అంత 'కిక్' వచ్చే ఘట్టమేమిటి, బాబాయ్యా?" నిజంగా డిస్గైపుల్ మొహం చేసి అడిగాను.

"ఒరేయ్, చిట్టిగా! కవితేమిటి, నాటకమేమిటి, కథేమిటి, వ్యాస మేమిటి, రాసే వాడిలో చేవ ఉంటే ప్రతి పేజీ, ప్రతి వాక్యం మధుబిందువులా, మనసైన జవ్వని చిరునవ్వులా హాయిగా ఉంటుంది. ఉదాహరణ కిది చూడు." పుస్తకం ఎత్తి తను చదువుతున్న పేజీలోంచి ఓ వాక్యం బయటకు చదివి వినిపించాడు. దాని అనువాదం—"మనం శిక్షించబడడం వల్లా, నరకానికి పోవడమైనా మన దోషాల వల్ల కాదు జరిగేది, మన ఆలోచన వల్ల."

బాబాయ్య ముఖం ఆలోచనతో నిండి ఉంది. స్వర్గం, నరకం మన చేష్టల వల్ల కాదు నిర్ణ యించేది—మనసం చేసుకోవడానికి మంచి ఆలోచనే.

"నరక మంటే నీకు నమ్మకం ఉందా?" బాబాయ్య నన్ను అడిగాడు.

"లేదు."

"పారిపో. కుర్రవాడివి—నిన్ను అలాటి ప్రశ్న అడగడం...స్వర్గం నరకం అంటే ఏమిటో చెబుతాను, వింటావా?"

మామ ఫైలోంచి తీసి పుస్తకం జాగ్రత్తగా మడిచి అల్మైరాలో పెట్టి సిగరెట్టు తీసి వెలిగించాడు.

మామయ్య పుస్తకం మడవడం చూస్తే పక్షిని మచ్చిక చేస్తున్నట్టు అనిపిస్తుంది. 'ఏదైనా హేండ్లింగ్ ఉండాలిరా' అంటూ ఉంటాడు సార్థకంగా నవ్వుతూ. మామయ్యని ఎరిగిన ఆడవాళ్ళు మామయ్య వదిలేస్తే పోయినారు తప్ప, ఏ ఆడదీ మామయ్యని వదులు కోవాలనుకోదు. ఇది మామయ్య అన్న మాట కాదు. మామయ్య అంతరంగికులు చెప్పిన మాట. మామయ్య ఏదో సంఘటన చెప్పటానికి ఉపోద్ఘాతం ఇచ్చా డన్న మాట. నేను ఆత్రంగా వింటున్నాను.

"ప్రకృతిని నువ్వు ఎరగవ్. . . నువ్వు ఇప్పు డున్న వయసులో నే ఉన్నప్పుడు జరిగిన. . ."

"ముచ్చటా?"

"సాంతం విని అది నువ్వే నిర్ణయించుకో, కాని, మధ్యలో ప్రశ్నలు వెయ్యకు. కన్‌క్లూజన్ నీ బాధ్యత."

"శేషగిరారావు గారూ!" బయట నుంచి పిలుపు. మామయ్య లేచి తలుపు దగ్గరకు వెళ్ళాడు.

ట్యూబ్ లైట్ వెలుతుర్లో సిల్కు లాల్చీ ధగధగ లాడింది. 'మామయ్యకి బట్టల మీద ఏమిటో తెలుసు' ఈ మాట అమ్మతో నే నంటుంటే నాన్న గారు విని నా మీద మండి పడ్డారు.

"ఆ వెధవ దగ్గర కెళ్ళకు. వాడు నిన్నూ చెడ గొట్టేస్తాడు. ఇప్పుడు ఆ నర్సు ముండ వాడి దగ్గరే ఉంటుందట కదూ?"

అవును, మామయ్య మళ్ళీ బండి మార్చేశాడు— అనబోయాను కాని, నాన్నగారి దగ్గరా. నాన్నగారి చివరి వాక్యం గది బయట నుంచే విన్నాను.

మామయ్య విజిటర్ని బయటనుంచి అటే పంపించి లోపలి కొచ్చాడు.

"ఏం చెబుతున్నానూ?"

"ప్రకృతి ...

"రైట్, రైట్. అప్పటికి ప్రకృతికి ఇరవై ఏళ్ళుంటా యేమో! మేలిమి బంగారం బొమ్మ. అంత అందమైన ఆడదాన్ని అప్పటి నుంచి ఇప్పటిదాకా నే చూడలేదు. ఎవరినైనా ఎదిరించే చిరునవ్వు. మంచి హుందా, బంగారానికి వెలిగారం అద్దినట్టు అహం కారం."

అహంకారం అంటే గుర్తొచ్చింది. కొంత మంది స్త్రీలలో కొట్టవచ్చినట్టు కనబడేది ఈ అహం కారమే. నీతో నాకేం ప్రమేయం? నాకు కావలసినవన్నీ ఉన్నాయ్. వయస్సు, డబ్బు, అందం, బలగం ... నువ్వేమిటి బోడి బ్రహ్మచారివి ... నా అహంకారానికి అద్దం నీ చూపు ... ఇలా ఉంటుంది వాళ్ళు మన వంక చూడటంలోనే ఆ చూపు.

"ఇంతకీ ప్రకృతి?" ఆలోచనలోంచి ప్రస్తుతం లోకి వచ్చి మామయ్య నడిగాను.

"క్రింద పోర్షన్‌లో ఉండేవాళ్ళు. కొత్తగా పెళ్ళి అయిన జంట. భర్తకి బాంకులో ఉద్యోగం. కాంపోజిట్ స్టేట్ రోజులు. మద్రాసు నుంచి వచ్చారు. మేడమీద నుంచి క్రింద బాత్‌రూమ్ కనబడు తుంది. వాళ్ళు ఆ పోర్షన్లో దిగిన దగ్గర్నుంచి నా మనసు మనసులో ఉండేది కాదు. కాళ్ళూ, కళ్ళూ ఆటే లాగుతూ ఉండేవి ... బాత్‌రూమ్‌కి అప్పుడు పై టాప్ లేదు. మేడమీద అలికిడి లేదని కాబోలు ధైర్యంగా ... ఒళ్ళంతా కళ్ళు చేసుకు చూస్తు న్నాను. బోటిచెల్లి వీనస్ జననంలో సాక్షాత్కరిస్తే ఎలా ఉంటుంది. నాకు గుండెలు దడదడలాడు తున్నాయ్. కళ్ళు మత్తుతో బరువెక్కుతున్నాయ్. నా చూపుల వాడి వెన్నులో గుచ్చుకున్నట్టు చటుక్కున తల ఎత్తి కిటికీ వంక చూసింది. . . కంగా రుగా గుండెల మీద చేతులు కప్పుకోలేదు ప్రకృతి. ఆవిడ ముఖంలో భావాన్ని ఆ క్షణంలో ఎవరు అర్థం చేసుకో గలరు! తీరుబడిగా స్నానం చేసింది. . . కాళ్ళు టపటప లాడుతుండగా నీటి క్షోభం మమ్మరంలో నా ఒళ్ళు తడి ఆరిపోతుండగా మేడ మెట్లు చొప్పున దిగి బాత్ రూమ్ వంకు వెళ్ళాను. తలుపు వేసే ఉంది.

"ప్లీజ్! పాలు పొంగుతు న్నట్లున్నయ్, వెళ్ళి దించి వస్తారా?"

"ఓ, యస్." ఒక్క ఉదుటున వాళ్ళ వంటిం ట్లోకి వెళ్ళాను. అప్ కాని పాలు పొంగలేదు కాని ఎర్రగా మీగడ కట్టి ఉన్నాయ్. షర్ట్ టవల్‌తో దించబోయాను. చెయ్యి చుర్రుమంది. నేను నోట్లో పెట్టుకొని బయటకు తీసి ఊదుకుం టున్నాను.

తడిజుట్టుతో, చీర గుండెల మీదుగా చుట్టుకుని, అందాల రాణిలా ప్రకృతి హుందాగా నవ్వుతోంది నన్ను చూసి, "అలేవారే, చెయ్యి చుర్రు పెట్టుకున్నారా, రండి లోపలకు."

— ఈ మాట విన్నాడేమో, ఆవిడ భర్త మెల్లగా బయటకు వచ్చాడు. ఆరడుగుల మనిషిని, అరంగు ళానికి కుదించుకు పోయేను.

"రండి, రండి" ఆహ్వానించా డాయన.

"అబ్బే, అక్కర్లేదు, నే వెడతా!"

"పాలు పొంగుతాయేమో— మీరు నీరసంగా ఉన్నారని — అరెరె కాఫీ తాగుదామే వెళ్ళిపో తున్నాడే అప్పి..." నేను బయటకు వచ్చేస్తూ విన్నాను."

"అదేనా? అంత అహం కారం!" నేను ఉండ బట్టలేక పోయాను.

"కాదురా. ఆత్మ విశ్వాసం. నాకు నరకాన్ని పరోక్షంగా చూపించాలని నిశ్చయం. ఆ క్షణాలో నరకంలోని నిప్పులు నా మనసులో కురిశాయి. నేను మళ్ళీ ఆమె ఎదుట తల ఎత్తలేదు ..."

మామయ్య నిట్టూర్చాడు.

నేనూ నిట్టూర్చాను, ఆశాభంగంతో. ★

## నీలూ

పూచిన
పువ్వులలో
పక్షుల
కిలకిలలో
పిల్లగాలుల
అల్లరిలో
పారే జలాల
గలగలలో
విరిసిన
వెన్నెలలో
వలపుల
తలపులలో
మల్లెల
తావులలో
నవ్వుల
గలగలలో
నాలో
ఇలలో
కలలో
నీవేలే నీలూ!
నాదేలే నీలూ!!

– కె. ఎస్. రామానుజం

